తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గర్షం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
15 ఫిబ్రవరి 2025
సంపుటి : 237
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ప్రధాని మోడీ అసలు బీసీయే కాదు



### జనగణను తప్పించుకునేందుకే బీజేపీ విమర్శలు

- కులగణన సర్వేపై బీజేపీ, బీఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం
- రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన
- గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సీఎం రేవంత్ వ్యాఖ్యలు



హైదరాబాద్,తరంగాలు
ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన,

-మిగతా 2 లో

## గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

- డంపుయార్డుతో కాలుష్యాన్ని నెత్తిన వేయకండి
- గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం

సంగారెడ్డి,తరంగాలు
గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్‌యార్డు ఏర్పాటును ఉపసహంరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం

-మిగతా 2 లో

## పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం

-భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
-16 నుంచి 20 వరకు జాతర..ట్రాఫిక్ ఆంక్షలు



సూర్యాపేట,
రాష్ట్రంలో రెండో అతిపెద్దదైన పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం అయ్యింది. ఈనెల 16 నుంచి 20 వరకు పెద్దగట్టు జాతర జరగనుంది. పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు

-మిగతా 2 లో

## స్థానిక ఎన్నికలే లక్ష్యంగా రాజకీయాలు

- బీసీ నినాదంతో అడుగులేస్తున్న పార్టీలు
- రాష్ట్రమంతా కులగణన చుట్టే రాజకీయాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పులతడకగా మారిందన్న బీజేపీ, బీఆర్ఎస్‌లు
- కులగణన సర్వే ద్వారా లబ్ధి పొందాలన్న ఎత్తుగడలు




నిజామాబాద్,తరంగాలు
స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అందరిదీ బిసిల దారిగా మారింది. బిసిలపై గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రేమను ఒలకబోస్తున్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బిసి బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నారు.

-మిగతా 2 లో



## సుంకాలపై వెనక్కి తగ్గేది లేదు


- మీ చర్యలకు..మా ప్రతి చర్యలు ఉంటాయి
- మీరు తగ్గిస్తే..ఆ మేరకు మేమూ తగ్గుతాం
- ప్రధాని మోడీతో భేటీలో తేల్చేసిన ట్రంప్

వాషింగ్టన్,
సుంకాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఇది దేశ హితం కోసం తీసుకున్న నిర్ణయమని అన్నారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా.. పరస్పర పన్నుల విషయంలో తగ్గేదేలే అని సున్నితంగా తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో భాగంగా శ్వేతసౌధంలో

-మిగతా 3 లో

## బిజేపీ లో ఇమడలేక పోతున్నా

- సొంత పార్టీతోనే పోరాడాల్సిన ఆగత్యం
- అవసరం లేదని చెబితే పార్టీని వీడుతా
- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,తరంగాలు
బిజెపిలో ఇమడలేక పోతున్నానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి రాజీనామా చేసేందుకు రెడీగా ఉన్నట్లు కూడా ప్రకటించారు. పార్టీలో వేధింపులు తట్టుకోలేక

-మిగతా 2 లో




## కొత్త సీఇసీ నియామకం కోసం కసరత్తు

న్యూఢిల్లీ
ప్రస్తుత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఈ నెల 18వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో సెలక్షన్ కమిటీ సమావేశమై కొత్త సిఇసిని ఖరారు చేయనుంది. ప్రధాని నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల సెలక్షన్ కమిటీలో ప్రధాని మోడీతోపాటు కేంద్ర న్యాయ శాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ కొత్త సిఇసి పేరును ఖరారు చేయనుంది.

-మిగతా 2 లో

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు



- అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం
- పదేళ్ల బీఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలన్న కిషన్ రెడ్డి

సంగారెడ్డి, తరంగాలు
తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..

-మిగతా 2 లో

# ప్రధాని మోడీ అసలు బీసీయే కాదు

(మొదటి తరువాయి)

ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష‘ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

# సుంకాలపై వెనక్కి తగ్గేది లేదు

(మొదటి తరువాయి)

ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఇరువురు నేతలు సంయుక్త విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రెసిప్రోకల్ టారిఫ్‌ల గురించి వచ్చిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను సమర్థించుకొన్నారు. ‘ప్రస్తుతం మేము రెసిప్రోకల్ నేషన్ అంటే ఎదుటి దేశం ఎలా స్పందిస్తే.. అలానే ప్రతిస్పందించే దేశం..అన అన్నారు. భారత్ లేదా మరే దేశమైనా సరే.. మాపై తక్కువ పన్నులు విధిస్తే.. మేము కూడా అలానే టారిఫ్‌లు వేస్తాము. భారత్ మాపై ఎంత శాతం పన్ను విధిస్తే.. మేమూ అంతే ఛార్జి చేస్తాము. వారి సుంకాలు ఎంత ఎక్కువన్నది ఇక మా సమస్య కాదు. నా తొలివిడత పాలనలో అధిక టారిఫ్‌లపై చర్చించాము. కానీ, ఎలాంటి రాయితీలు పొందలేకపోయాం. అందుకే మేము తేలికైన మార్గాన్ని ఎంచుకొన్నాం. వారెంత విధిస్తే.. మేము అంతే ఛార్జి చేస్తాం. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య అని అన్నారు. మాకు ఐరోపా అత్యంత సమస్యాత్మకం. ఎవరూ కనీవినీ ఎరుగని స్థాయిలో మాపై పన్నులు విధిస్తున్నారు. వారు చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నారు. ఆ చర్యలతో మేము ఏమాత్రం సంతృప్తిగా లేము. ఇక చైనా విషయం మరింత భయంకరం. నేను అధికారంలోకి రాక ముందు కనీసం 10శాతం కూడా పన్ను విధించేవారు కాదు. నేను తొలిసారి పగ్గాలు చేపట్టినప్పుడు వారి నుంచి వందల బిలియన్ డాలర్ల పన్నుల రూపంలో వసూలు చేశాం. మేము సరిగ్గా ఎలా చేయాలో అలానే చేశాము‘ అని ట్రంప్ వివరించారు. మోదీ-ట్రంప్ పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్ల దాటించే లక్ష్యంతో మిషన్-500ను ప్రకటించారు. ఇక మోదీ పర్యటన రోజే పరస్పర టారిఫ్‌ల విషయాన్ని ట్రంప్ ముందుగానే తెరపైకి తెచ్చి బలమైన సంకేతాలు పంపారు. ‘మూడు అద్భుతమైన వారాలు. ఇప్పటివరకు అత్యుత్తమైనవి కావచ్చు. కానీ, ‘నేడు మాత్రం అత్యంత ముఖ్యమైంది. రెసిప్రోకల్ టారిఫ్స్‘ అంటూ నర్మగర్భ వ్యాఖ్యలను పోస్టు చేశారు. మోదీతో భేటీకి కొద్ది గంటల ముందే.. అన్ని దేశాలపై పరస్పర సుంకాలను అమలు చేస్తూ.. ఫైల్‌పై సంతకం చేశారు.

# బీజేపీ లో ఇమడలేక పోతున్నా

(మొదటి తరువాయి)

పోతున్నానని, అవసరం లేదని క్లారిటీ ఇస్తే ప్రాథమిక సభ్యత్వాన్నీ వదులు కునేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. గోల్కొండ,గోషామహల్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని తాను సూచించిన బీసీ నాయకుడికి కాకుండా ఎంఐఎం లీడర్ల వెంట తిరిగే వ్యక్తికి ఇచ్చారంటూ మండిపడ్డారు. ’2014లో భారతీయ జనతా పార్టీలో నేను చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నా.. ఇక నా వల్ల కావడం లేదు.. పార్టీకి నా అవసరం లేదు.. వెళ్లిపో అని అంటే ఇప్పటికిప్పుడే వెళ్లిపోవడానికి సిద్ధం.. గోల్కొండ జిల్లా అధ్యక్ష పదవి ఎస్సీ లేదా బీసీకి ఇవ్వాలని నేను సూచించాను.. కానీ, ఎంఐఎంతో సంబంధాలు కొనసాగించే వ్యక్తిని నియమించారు. ఇదేంటని పార్టీకి చెందిన కీలక నేతకు ఫోన్ చేసి అడిగితే ఆ విషయం తనకు తెలియదని సమాధానం చెప్పారు.. ఆ జవాబుతో నా వెనుక జరుగుతున్న కుట్ర కోణం బయట పడింది. నేను ఇప్పటి వరకు బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్‌లతోనే పోరాటం చేస్తూ వచ్చాను. కానీ, సొంత పార్టీలోనూ యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఎదుర్కోవడం దురదృష్టకరం.. జిల్లా అధ్యక్ష పదవి అనేది పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ సూచించిన వ్యక్తికి ఇవ్వడం ప్రతిచోటా జరుగుతుంది. కానీ, ఇక్కడ నా సూచన ఎందుకు పక్కన పెట్టాల్సి వచ్చింది. దీనిపై సంజాయిషీ ఇవ్వాలి. వెంటనే అధ్యక్షుడిని మార్చాలి. జీవితంలో నేను ధర్మ ప్రచారం, ధర్మ యుద్ధం నేర్చుకున్నా. ప్రస్తుతం పార్టీలో కొందరిలా బ్రోకరిజం నేను నేర్చుకోలేదు. వాళ్ల కారణంగా ఈ రోజు పార్టీ వెనుకబడింది. రాష్ట్రంలో ఎప్పుడో బీజేపీ ప్రభుత్వం రావాలి. కానీ ఇలాంటి రిటైరైన వ్యక్తులు ఉంటే బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాదు’ అంటూ వ్యాఖ్యానించారు. రాజాసింగ్ కామెంట్స్ బీజేపీలో హాట్ టాపిక్ గా మారాయి. బీజేపీ ఇటీవలే 19 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా మరో నాలుగు జిల్లాలకు ప్రెసిడెంట్లను ప్రకటించింది. గోల్కొండ గోషామహల్ జిల్లా అధ్యక్షుడిగా ఉమా మహేంద్ర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా సీ గోదావరి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఊటుకూరు అశోక్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వల్లభు వెంకటేశ్వర్లు పేర్లను కేటాయించింది. గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ఉమామహేంద్రను నియమించడంపై రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధ్యక్షుడిని మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. ‘రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్ట్రంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజుల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడెరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. ‘కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా‘ అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓ౩అ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరగనున్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

(మొదటి తరువాయి)

తీరుపై హరీష్ రావు మండిపడ్డారు. జీహెచ్ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శుక్రవారం గుమ్మడిదలలో గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ.. సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపుర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపామని చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్జ్ఞ÷నీ లెక్క చేస్తున్నారని విమర్శించారు. వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారని.. రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదన్నారు. గుమ్మడిదల రైతులు అందరికీ ఆదర్శమని.. బంగారం వంటి పంటలు పండిస్తారని తెలిపారు. తక్షణమే డంపు యార్డు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల బూములు గుంజుకున్నారని..న్యాల్కల్‌లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అన్నారని.. ఇందిరమ్మ కాలం నాటి ఎమ్జ్ఞ÷నీని తలపిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఊళ్లలో మంది ఎంత మంది ఉంటే అంత మంది పోలీసులను పెట్టారని.. ఓట్లేసిన పాపానికి ప్రజలను మోసం చేశారంటూ మండిపడ్డారు.

# పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం

(మొదటి తరువాయి)

ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.సూర్యాపేట జిల్లా పెద్దగట్టులో లింగమంతులస్వామి జాతర పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ జాతరకు 20 లక్షల మందికిపైగా భక్తులు రానున్నారు. రూ.5 కోట్లతో రహదారుల మరమ్మతులు, గుట్టపై నుంచి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజీల పనులు చేపట్టారు.. గుట్టపై చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. 21 శాఖల జిల్లా అధికారుల కోసం గుట్ట కింద పందిళ్లతో ప్రత్యేక గదులను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడికి వచ్చే ప్రముఖుల కోసం అతిథి గృహాన్ని సిద్ధం చేశారు. గుట్టపై ఎక్కడపడితే అక్కడ జంతుబలి చేయకుండా ప్రత్యేకంగా షెడ్డును నిర్మించారు. గుట్టపై జంతువుల రక్తాన్ని శుభ్రంచేసే యంత్రాన్ని సిద్ధం చేశారు. ప్రమాదకరంగా ఉన్న చెరువుకట్టకు కర్రలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. తలనీలాలు సమర్పించిన భక్తులు స్నానం చేసేందుకు గుట్ట కింద కోనేరుతోపాటు గుట్టపైన షవర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న శాశ్వత మరుగుదొడ్లతోపాటు తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పెద్దగట్టు జాతర సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఈనెల16న జాతర ప్రారంభం కానుండగా 16,17,18 తేదీల్లో హైదరాబాద్ - విజయవాడ 65వ జాతీయ రహదారిపై నుంచి వెళ్లే వాహనాలను నార్కెట్ పల్లి మీదుగా దారి మళ్లించనున్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం పోలీసులు నాలుగు చోట్ల ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్‌కోసం మొత్తం 25 ఎకరాలు సేకరించి చదును చేస్తున్నారు. సూర్యాపేట మీదుగా పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తుల వాహనాలు హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి రామకోటి తండాకు వెళ్లే మార్గంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. గరిడేపల్లి, పెన్‌పహాడ్ నుంచి దురాజ్‌పల్లి నుంచి వచ్చే భక్తుల వాహనాలను పాత కలెక్టరేట్ కార్యాలయం వెనుక కేటాయించిన స్థలంలో పార్కింగ్ కు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే వీఐపీ వాహనాలను పెద్దగట్టు తూర్పు మెట్లకు ఎదురుగా ఉన్న స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాటు చేశారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా రాజకీయాలు

(మొదటి తరువాయి)

ఇందులో అన్ని పార్టీలది బిసి దారి కావడం గుర్తించాలి. దీంతో రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అన్ని పార్టీలు ప్రధానంగా బీసీ, వర్గీకరణ అంశాలపై దృష్టి పెడుతున్నాయి. రాష్ట్రమంతా కులగణన చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పులతడకగా మారిందని బిజెపి, బిఆర్ఎస్‌లు విమర్శిస్తున్నాయి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ఆయన మొత్తం బిసి గళాన్ని ఎత్తుకున్నారు. బీసీ నేతలు ఆర్. కృష్ణయ్య.. ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తీన్మార్ మల్లన్న కూడా బీసీ జపం చేస్తున్నారు. బీసీ ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా ఎత్తుగడలు వేస్తున్నారు. బీసీల విషయంలో వీరిని ఆయా పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు నడిపిస్తున్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తున్నది. ఎమ్మెల్సీ కవిత బిసి నినాదంతో రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఎలుగెత్తుతున్నారు. అందుకే స్థానిక ఎన్నికల్లో ’బీసీ’ అంశమే ప్రధాన ఎజెండాగా ముందుకెళ్లేందుకు పార్టీలన్నీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. బీసీల అంశాన్ని కాంగ్రెస్ తనకు అనుకూలంగా మలుచుకుంటే .. బీఆర్ఎస్ మాత్రం అదే అస్త్రాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రయోగి స్తున్నది. కుల గణన పక్రియ కాంగ్రెస్‌కు ప్రతికూలంగా చేసేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నది. కులగణన అంశంపై బీజేపీ పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నది. పార్టీ బలోపేతంతోపాటు రాష్ట్రంలో తమ పార్టీ పాగా వేసేలా వ్యూహాత్మక ఎత్తుగడ వేస్తున్నది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తానని ఇప్పటికే ప్రకటించగా.. ఇక రాష్ట్ర అధ్యక్ష పదవిని సైతం బీసీకే ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. గతంలో బీజేపీ స్టేట్ చీఫ్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ను÷- నియమించిన విషయాన్ని గుర్తు చేస్తున్నది. త్వరలో ప్రకటించబోయే స్టేట్ చీఫ్ కూడా బీసీ వ్యక్తే అనే సంకేతాలు ఇచ్చింది. కుల గణనపై చర్చలో భాగంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కూడా బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆరోపించారు. దీంతో బీసీల నుంచి మద్దతు లభిస్తుందని ఆ పార్టీ భావిస్తున్నది. పార్టీ లైన్‌కు భిన్నంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ అంశాన్ని ఎత్తుకున్నారు. ఏడాది క్రితమే యునైటెడ్ పూలే ఫ్రంట్ ఏర్పాటు చేసి బీసీ సంఘాలను ఏకం చేసే ప్రయత్నం చేశారు. తరచూ వారితో సమావేశమవుతూ కాంగ్రెస్ 42శాతం హామీపై ఒత్తిడి తేవాలని దిశానిర్దేశర చేశారు. బీసీ సంఘాలతో పలుమార్లు భేటీ అయ్యారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# కులగణన శాస్త్రీయంగా నిర్వహించాలి







**-ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి**

**-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

**హైదరాబాద్,14ఫిబ్రవరి, తరంగాలు :** తప్పులతడక సర్వేను బుట్టదాఖలు చేసి కులగణనలో ప్రజలందరిని భాగస్వాములను చేసి తాజాగా, శాస్త్రీయంగా రీసర్వే చేపట్టాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇటీవల జరిపించిన సర్వే,నిండు శాసనసభ సాక్షిగా వెల్లడించిన నివేదిక చిత్తు కాగితంతో సమానమన్నారు.హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శుక్రవారం మధ్యాహ్నం ఎంపీ రవిచంద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడారు .ప్రభుత్వం ఆషామాషీగా, తూతూమంత్రంగా సర్వే జరిపించిందని, చిత్తశుద్ధి లోపించిందన్న నిర్ణయానికి వచ్చిన బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు దానిని పూర్తిగా తిరస్కరించారన్నారు .రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే (2014 ఆగస్ట్ 17వతేదీన) మహానేత కేసీఆర్ ఒక రోజులో జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే (ఎస్ కే ఎస్ )లో దేశవిదేశాల నుంచి వచ్చిన తెలంగాణ వాళ్లంతా పాల్గొన్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎస్ కే ఎస్ ప్రకారం బీసీల జనసంఖ్య కోటి 85లక్షల 61వేల 856 (1,85,61,856) కాగా (51శాతం ),10ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే కోటి 64లక్షల 9వేల 179 (1,64,09,179)(46.25శాతం )అని పేర్కొనడం విడ్డూరంగా,బీసీ జనాభా 21లక్షల 52వేల 677 తగ్గినట్లు చూపడం అసంబద్ధంగా ఉందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.ప్రతి పదేళ్లకొకసారి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించే లెక్కల ప్రకారం జనాభా 13.5 శాతం పెరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటర్లు 3 కోట్ల 35లక్షలు కాగా,18ఏళ్ల లోపు వాళ్లు 25% ఉంటారనే,3 కోట్ల 90 లక్షల మందికి పైగా ఉన్న ఆధార్ కార్డుల ప్రకారం జనాభా 4 కోట్ల 30 లక్షలకు మించుతుందన్నారు.ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన సర్వేలో మొత్తం జనాభానే 3 కోట్ల 54 లక్షల 77 వేల 554 (3,54,77,554)అని పేర్కొందని,ఇది ఎస్ కే ఎస్ నివేదిక కంటే కూడా 9 లక్షల 18 వేల 242 (9,18,242) తక్కువ అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణచివేసే, అన్యాయం చేయాలనే దురుద్దేశంతోనే సర్వే అశాస్త్రీయంగా జరిపించిందని ఆయన మండిపడ్డారు. సర్వేపై పాలకులు వితండవాదంతో కుల సంఘాలపై ఎదురుదాడికి దిగారని.. బీఆర్ఎస్,కుల సంఘాలు లెక్కలతో సహా అది బోగస్ అని నిరూపించడంతో,ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిగొచ్చిందన్నారు. తిరిగి జరుపనున్న కులగణనను అందులో పాల్గొనని 3.1శాతం మందికే పరిమితం చేయకుండా,ఎన్యూమరేటర్స్ ప్రతి ఇంటికి విధిగా వెళ్లి శాస్త్రీయ పద్ధతిలో మొత్తానికి మొత్తం చేపట్టాలని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.అర్థంపర్థం లేని కాలమ్స్,57 ప్రశ్నలతో ప్రజలను అయోమయానికి గురి చేయకుండా, సామాజిక వర్గం (కులం) తెలుసుకునేందుకు రెండు మూడు కాలమ్స్ తో సర్వేను సమగ్రంగా జరిపించాలని,వివరాలను చిత్తశుద్ధితో వెల్లడించాలని ఆయన కోరారు.అలాగే, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం , తెలంగాణ తొట్టతొలి అసెంబ్లీలో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తీర్మానాన్ని అనుసరించి చట్టసభల్లో 33% రిజర్వేషన్స్ అమలునకు చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఇందుకోసం అఖిల పక్షాన్ని ప్రధాని నరేంద్రమోడీ వద్దకు తీసుకెళ్లాలని, ఓబీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని, ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలంటూ ప్రధానిపై మరింత వత్తిడి పెంచుదామన్నారు .జనాభా దామాషా ప్రకారం చూస్తే మంత్రిమండలిలో 9మంది బీసీలకు గాను కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారని, ఖాళీగా 6 స్థానాలను బీసీలకే కేటాయించాలని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కోతి కిశోర్,వివేక్ రాజు,కొండపల్లి శ్రీనివాస్ యాదవ్, గోపగాని రఘు తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాల వినియోగాన్ని పెంచి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి



**-సింగరేణి సి అండ్ యం.డి ఎన్ బలరాం**

**-ఓసి త్రీ గని ఆకస్మిక తనిఖీ**



**గణపురం, ఫిబ్రవరి 14 (తరంగాలు)** యంత్రాల వినియోగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ అన్నారు.గురువారం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరామ్, డైరెక్టర్,ఈ అండ్ ఎంసత్యనారాయణ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు భూపాలపల్లి కేటీకే ఓసీ 3 గనిలో ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ తమకు కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని సూచించారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే గనుల్లో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులతో చైర్మన్ మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అందరూ కూడా పనిలో అలసత్వాన్ని వదిలి ఉత్సహంగా పని చేయాలని, విధులకు గైర్హాజరు కావడం వల్ల సంస్థకు అలాగే వారి కుటుంబాలకు కూడా నష్టం జరుగుతుందని తెలిపారు. మీకు కావలసిన అన్ని వనరులు పరికరాలు యసి డి యల్ లు ఏర్పాటు చేస్తామన్నారు.ఆసుపత్రుల అడ్మినిస్ట్రేషన్ కు మిలిటరీ డాక్టర్ ను నియమిస్తామని సంస్థలో మహిళా ఉద్యోగులు పెరుగుతున్న సందర్భంగా వారికి కావలసిన అన్ని ఏర్పాట్లను సంస్థ చేస్తుందని, అలాగే మహిళా ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకతకు కృషి చేయాలని, వారు వివిధ కేటగిరీలో ఉద్యోగాలను చేస్తూ ఉండాలని, భూగర్భంలో కూడా దిగి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకు తోడ్పడాలని సూచించారు. సంస్థలో చేరిన మహిళలకు ఇ.పి ఆపరేటర్లుగా వెళ్లడానికి అవకాశం ఉందని దానిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు.గనులలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించే దిశగా పని చేయాలనిగనిలో పనిచేస్తున్న ఉద్యోగులతో మాట్లాడారు అలాగే అక్కడికి విచ్చిన ఓసీ3 పరిసర గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను విన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, జిఎం మనోహర్ జిఎం సి పి పి ఎస్ ఓ టు జి ఎం.కవీంద్ర, సీఎంఓఏ ఐ అధ్యక్షులు వెంకట రామిరెడ్డి, ప్రాజెక్టు అధికారి బిక్షమయ్య మేనేజర్ లు శ్రీనివాస్, శ్రీనాథ్ , ఏఐటియుసి గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, ఐ ఎన్ టి యు సిప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ రాజేందర్ తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హరి నాయక్ పార్థివదేహానికి నివాళులర్పించిన

**-మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు**





**మిర్యాలగూడ ఆర్సి, 14ఫిబ్రవరి,తరంగాలు:** దామరచర్ల మండలం రాళ్లవాగుతండ గ్రామానికి చెందిన నునావత్ హరి నాయక్-51 తను పండించిన పంటలకు సరైన మద్దతు ధర రాదేమోనని,దిగుబడి ఆశించినంత స్థాయిలో రాదేమోనని మనస్థాపానికి గురై తన పంట పొలంలోనే ఆకస్మిక మృత్యువాత పడ్డాడు.విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి వెళ్లి నునావత్ హరి పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి నునావత్ హరి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.వారి వెంట తాజా మాజీ సర్పంచ్ దీరావత్ పున్నా నాయక్, నునావత్ రవి, రుణావత్ శ్రీను, దీరావత్ యాదగిరి, కృష్ణ, ధీరావత్ అశోక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నునావత్ హరి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వీరాచారి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం



**గణపురం, ఫిబ్రవరి 14(తరంగాలు):** గతవారం ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందిన మండలంలోని రవి నగర్ గ్రామానికి చెందిన వీరాచారి కుటుంబానికి టిఆర్ఎస్ నాయకులు పేరాల దేవేందర్ రావు ఆధ్వర్యంలో రూ.8 వేల ఆర్థిక సాయంతో పాటు రైస్ మిల్లర్స్ జిల్లా నాయకులు అంకిళ్ళ రఘుపతి రెడ్డి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వీరాచారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి మండల నాయకులు ఉడత సాంబయ్య యాదవ్ పేరాల భాస్కరరావు వుల్లంగుల రాజు పబ్బోజు ఉపేంద్ర చారి సూరంపల్లి సుధాకర్ అంకిల్ల తిరుపతిరెడ్డి పేరాల సంపత్ రావు చేకూటి రవీందర్, బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నవేణి కృష్ణ యాదవ్ లు పాల్గొన్నారు.

## ఈనెల 17న ఇసుక డంపుల వేలం

**తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి**

**గణపురం,ఫిబ్రవరి14(తరంగాలు):** అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులకు ఈనెల 17 సోమవారం నా వేలంపాట నిర్వహించడం జరుగుతుందని గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి తెలిపారు.మండలంలోని మైలారం, చెల్పూర్ గ్రామాల్లో అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిబంధనల మేరకుఈ రెండు గ్రామాల్లో సీజ్ చేసిన ఇసుకను 17 న మధ్యాహ్నం 2 గంట లకు వేలంపాట వేయడం జరుగుతుందని ఆసక్తిగల రైతులు రూ. 5 వేల డిపాజిట్ సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పూర్తి వివరాలకు గణపురం తహసిల్దార్ కార్యాలయం లో సంప్రదించాలని అన్నారు.

## జాతీయస్థాయి ఫెన్సింగ్ క్రీడలో గెలుపొందిన విద్యార్థిని




**పర్వతగిరి, (ఫిబ్రవరి 14) తరంగాలు:** బీహార్ లోని పాట్నాలో పాటలీపుత్ర స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 10, 11 ,12 ,13 తారీకులలో జరిగిన జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటిలలో మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న M.రుచిత జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలో గెలుపొంది రజత పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ P.అపర్ణ తెలిపారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన రుచితను పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం, పేరెంట్ కమిటీ అభినందించారు.

## లింగమంతుల స్వామిని దర్శించుకున్న

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నెక్కొండ,ఫిబ్రవరి 14( తరంగాలు):** నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలో కొనసాగుతున్న లింగమంతుల స్వామి జాతరకు ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్ట్ ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఓబీసీఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కుసుమ చెన్నకేశవులు,చల్ల శ్రీపాల్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, ఈదునూరి సాయికృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రవి,గొలుసు రమేశ్,వెంకట్రాం,బాలాజీ భద్రయ్య, యాదగిరి,బానోత్ శంకర్,నాయక్ రెడ్లవాడ గ్రామం మాజీ ఉపసర్పంచ్ బర్ల వీరభద్రం,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల రాజు, దూదిమెట్ల రాజు,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వన దేవతలను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**వరంగల్,14ఫిబ్రవరి, తరంగాలు :**
మేడారం సమ్మక్క సారమ్మ వన దేవతలను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం దర్శించుకున్నారు.వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, మడికొండ పాక్స్ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్, కొత్త కృష్ణా రెడ్డి, దువ్వ విజయ్,పోలు సతీష్ కుమార్, పసునూటి భాస్కర్ లు అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో సుఖ సంతోషాలతో సుబిక్షంగా ఉండాలని సమ్మక్క సారలమ్మ లను మొక్కుకున్నట్లు తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి.

-సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ.
-శోభయాత్రను విజయవంతం చేయాలి.

**తొర్రూర్ ఫిబ్రవరి 14 తరంగాలు న్యూస్**
బంజారాలా ఆరాధ్య దైవం 14 కోట్ల బంజారా ప్రజల ఆదర్శప్రాయుడు బంజారా జాతిని జాగృతం చేసిన వీర సూర్ బాల బ్రహ్మచారి సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ తొర్రూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శోభాయాత్రను జయప్రదం చేయాలని కమిటీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన నేతలు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సెలవు దినంగా ప్రకటించకుండా కాలయాపన చేస్తుందాని అన్నారు. ఇది బంజారా ప్రజలకు తీవ్ర అసహనాన్ని కలిగిస్తుందని అన్నారు. శోభాయాత్రకు సంబంధించిన ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేస్తున్నామని సేవాలాల్ మహారాజ్ భక్తులకు అభిమానులకు పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. బంజారా జాతి ఏకం కోసం సేవాలాల్ మహారాజ్ జయంతి



సందర్భంగా శోభాయాత్ర ఎంతగానో ఉపయోగపడుతుందని, జాతి సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఈ శోభాయాత్ర ఎంతో భక్తిశ్రద్ధలతో కొనసాగుతుందని అన్నారు. తొర్రూరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి బంజారాలు పట్టణ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల నుండి ప్రారంభమయ్యే ర్యాలీ గాంధీ చౌరస్తా మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీగా కొనసాగుతుందని అన్నారు. బంజారా జాతిలో పుట్టి వివిధ రంగాలలో పనిచేస్తున్నటువంటి వారందరూ స్వచ్ఛందంగా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జాటోత్ రమేష్, మాలోతు సురేష్ బాబు, గుగులోతు అరుణ్ కుమార్, జాటోతూ యాకేందర్, బానోత్ తారక్ శ్రీను, జాటోద్ బాలాజీ, భూక్య బాలాజీ, భూక్య నవీన్, ధరావత్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినిత్యం ప్రాణంతో చెలగాటమాడే గౌడ వృత్తి ఎంతో ప్రమాదకరమైనది

-పోస్టల్ డిపార్ట్మెంట్ ప్రవేశ పెట్టిన ప్రమాద భీమా పాలసీని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గౌడ సంఘము కార్యాయంలో సంఘము అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గడ్డం దశరథ గౌడ్ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రాణంతో చెలగాటమాడే గౌడ వృత్తి ఎంతో ప్రమాదకరమైనది. కావున పోస్టల్ డిపార్ట్మెంట్ వారు ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పాలసీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గౌడ సంఘంలోని సభ్యులకు నేను నా సొంత డబ్బులతో మరియు కౌండిన్య అసోసియేషన్ హాఫ్ నార్త్ అమెరికా వారు ఈ పాలసీ చేపిస్తున్నాము. కావున గౌడ కులస్తులు అందరూ కూడా దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు చందర్ గౌడ్,గౌడ సంఘం ఉపాధ్యక్షులు నాతి రాజు, ప్రధాన కార్యదర్శి బొడిగ వెంకన్న, డైరెక్టర్లు చెరుకు కృష్ణమూర్తి, బత్తిని నరసయ్య, రంగ స్వామి,గడ్డమీది నాగరాజు, గౌడ సంఘం నాయకులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి.

-సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు
-ఫిబ్రవరి20న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి.

**కేసముద్రం,ఫిబ్రవరి 14, (తరంగాలు)**
కేసముద్రం మార్కెట్ యార్డ్ లో సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందిఅనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్, అధ్యక్షతన జరిగిన సభలో నదగిరి వెంకటేశ్వర్లు, ఏ ఐ కే యం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణలు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 వాగ్దానాలను, 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న హైదరాబాదులో నిర్వహించే భారీ నిరసన ప్రదర్శన,సభకు ప్రజలు భారీ ఎత్తున కదిలి జయప్రదం చేయాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ



రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు, వ్వాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, వైద్య సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ.ఐ ఎఫ్ టి యు నాయకులు బట్టు నాగేశ్వరరావు, మిట్ట గడుపుల వెంకన్న, కాసు సూరయ్య, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, సంజీవ, ఉపేందర్, ఆదినారాయణ, ఊదరి వీరయ్య, నాన్న బాల దూడయ్య, సజ్జనపు సరస్వతి, రుక్కమ్మ, బి సరిత, రంగమ్మ, ప్రమీల, జయమ్మ, పార్వతి, కమ్లి, రాధిక లలిత, తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి విలేఖరి మల్లారెడ్డిని పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా



**ఆలేరు ఆర్సీ,ఫిబ్రవరి 14(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మాసాన్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, సాక్షి విలేఖరి అట్ల మల్లారెడ్డి తండ్రి అట్ల సత్తి రెడ్డి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శుక్రవారం మల్లారెడ్డి స్వగృహానికి వెళ్లి వారి తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. జర్నలిస్ట్ మల్లారెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గుండాల మండల అధ్యక్షులు సూరారపు నరేష్, ఉపాధ్యక్షులు పొన్నగాని యాదగిరి, కోశాధికారి చిలుకూరి మోహన్, సభ్యులు అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో కులాంతర మతాంతర ప్రేమ వివాహాలు

-కులాంతర మతాంతర ప్రేమ వివాహాలు చేసుకోవడానికి ముందుకొస్తున్న యువతను అభినందించి అండగా నిలబడాలి.....
-గూగులత్ కిషన్ నాయక్, సాదుల శ్రీనివాస్.

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 (తరంగాలు)**
కుల, మతాంతర వివాహితుల ఆత్మీయ అభినందన సభ మహబూబాబాద్ జిల్లా కేంద్రం పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో కేవీపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గిరిజన సామాజిక చైతన్య వ్యవస్థాపక అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్ అలాగే కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ పాల్గొని ఈ అభినందన సభను ఉద్దేశించి మాట్లాడుతూ కుల మతాంతర వివాహాలు ప్రోత్సహించాలని ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ కేవలం భారతదేశం లోనే ఉన్నది అని ఈ కుల వ్యవస్థ క్యాన్సర్ జబ్బు కంటే ఎయిడ్స్ జబ్బు కంటే ప్రమాదకరంగా మారిందని కులాంతర వివాహాలు మతాంతర వివాహాలు చట్ట విరుద్ధమైనవి కావు చట్టబద్ధమైనవే రాజ్యాంగబద్ధమైనది కుల మతాంతర వివాహాలను ప్రోత్సహించాలని భారత రాజ్యాంగమే పేర్కొన్నది కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు బాటలు వేస్తాయి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పష్టంగా పేర్కొన్నారు. భారతదేశంలో కుల నిర్మూలన





జరగాలని మతం కంటే మానవత్వం గొప్పదై ఉండాలి కుల దృహంకార హత్యల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకులను నిలదీయాలి కులతత్వం రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్న ఉన్మాద గుంపులను ప్రతిఘటించాలి. మనుషులంతా ఒక్కటేనని భావనలకు దోహదపడే కులాంతర మతాంతర ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలి ప్రత్యేక చట్టం చేయాలి ఇలాంటి కేసుల విచారణ కోసం ఇలాంటి కేసుల విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి నిందితులకు వెంటనే శిక్షపడేలా చేసినప్పుడే కొంతైనా మార్పు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.ఇలాంటి చర్యలు అరికట్టడానికి కులాంతర వివాహితుల రక్షణ చట్టం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమం తదనంతరం కుల మతాంతర వివాహితుల సంక్షేమ సంఘం తరఫున కె వి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో కుల మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకు సన్మాన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మందుల మహేందర్, చీపిరి యాకయ్య, యాకోబు, శేషం ప్రశాంత్, నాగెల్లి సురేష్, సోమవారపు ఎల్లయ్య, పులిపాక నాగరాజు, చేపూరి గణేష్, మచ్చ వెంకటేశ్వర్లు, వివాహ జంటలు: ముత్యం బాలకృష్ణ - అశ్విని, తేజావత్ రాజేందర్- రాధిక, కొత్తపెల్లి శ్రావణ్ కుమార్ - మనీషా, కాగితపు అశోక్- అనూష ,వంశీ- సన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జనమే బలం అని నమ్మే నిస్వార్థ నాయకుడు ఈగ మల్లేశం



















- ఇల్లంద రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు
- వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ
- వర్ధన్నపేటలో ఘనంగా ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు

**వర్ధన్నపేట,14ఫిబ్రవరి, తరంగాలు :** ప్రజా సేవే ధ్యేయంగా నిరంతరం జనమే తన బలమని నమ్మే నిస్వార్ధ నాయకుడు ఈగ మల్లేశం అని బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి అన్నారు.శుక్రవారం కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్, పద్మశాలీ సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం జన్మదిన వేడుకలను వర్ధన్నపేట పట్టణంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వం7ర్ధన్నపేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి హాజరయ్యారు.మొదట మండలం ఇల్లంద గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఈగ మల్లేశం జన్మదినం సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు.అనంతరం ఈగ మల్లేశం స్వగృహంలో నిర్వహించిన వేడుకల్లో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు,సీనియర్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మిఠాయిలు పంచి బాణాసంచా



పేల్చి సంబరాలు జరుపుకున్నారు. తదనంతరం వర్ధన్నపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి పిట్టల భాస్కర్, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ,ప్రెస్ క్లబ్ సభ్యులు కత్తి వేణు కుమార్,గడ్డం నాగరాజు, సమ్మెట రాజు,సట్ల అనిల్,పసునూరి మురళి,ఆభర్ల బాలకొమురయ్య,నాయకులు పెంచికల కుమారస్వామి,తుమ్మల యాకయ్య,ఏరుకొండ వేణుగోపాల్ రావు,మాజీ సహకార సంఘం డైరెక్టర్ కంకర శ్రీనివాస్,కొండేటి శ్రీనివాస్,పిట్టల రాజు, పెదగోని కవిరాజు,సిలువేరు రాజుకుమార్,పుట్ట రఘు గౌడ్,జర్నలిస్టులు మహ్మద్ అజిజుద్దీన్,రాజు, నరేష్,వివిధ సంఘాల నాయకులు,వివిధ గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.





# 1000 లీటర్ల బెల్లం పానకం పట్టివేత




**నెక్కొండ ఫిబ్రవరి 14( తరంగాలు):** నెక్కొండ మండలంలోని మహబూబ్ నాయక్ తండాలో గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న నమ్మదగిన సమాచారం మేరకు నెక్కొండ పోలీస్ లు గుడుంబా స్థావరాలు పై మెరుపు దాడి చేశారు.ఈ దాడిలో భూక్య సరోజ వైఫ్ ఆఫ్ ఏలీయా , ఇంటి దగ్గర దాదాపుగా 1000 లీటర్ల పానకం,15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని పానకము ధ్వంసం చేశారు.అదేవిధంగా భూక్య వాలి వైఫ్ ఆఫ్ వాగ్య మహబూబ్ నాయక్ తండ ఈమె దగ్గర కూడా 500 లీటర్ల పానకం ధ్వంసం చేసి పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్, ట్రైనింగ్ ఎస్సై మహేష్ తెలిపారు. వెళ్లడం జరిగింది. సాయి రెడ్డి పల్లి లో పెట్రోలింగ్ చేస్తుండగా ' ప్రభుత్వం నిషేధించిన ఇసుక



దందా చేస్తున్న దాసరి సారయ్య, సన్ ఆఫ్ వెంకటయ్య, కల్లెడ గ్రామం ' పర్వతగిరి మండలం అను తను ట్రాక్టర్ డ్రైవర్ గా ' ఉండి ల్యాబర్తి వాగు నుంచి ఎలాంటి అనుమంతులు లేకుండా ఇసుకను తీసుకువస్తుండగా అతనిని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేశారు.

## దశదిన కర్మ కు హాజరైన నాయకులు



**నర్సంపేట ఫిబ్రవరి 14 తరంగాలు:** నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మాజీ ఎంపీపీ రుద్ర ఓం ప్రకాష్ సోదరుడు రుద్ర లింగమూర్తి దశదిన కర్మకు శుక్రవారం పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా లింగమూర్తి చిత్రపటానికి పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి వెన్న ముద్దల శ్రీధర్ రెడ్డి తో పాటు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లింగమంతుల స్వామి పెద్దగట్టు చైర్మన్ కు సన్మానం



**మిర్యాలగూడ ఆర్సీ, 14ఫిబ్రవరి, తరంగాలు :** దురాజ్పల్లి లింగమంతుల స్వామి పెద్దగట్టు చైర్మన్ పోలబోయిన నరసయ్య ను మిర్యాలగూడ డివిజన్ యాదవ్ సంగం ప్రధాన కార్యదర్శి చేగొండి మురళి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. వీరితోపాటు గౌరవ సలహాదారు గుండె బోయిన నాగేశ్వరరావు యాదవ్, యాదవ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా



**వర్ధన్నపేట,14 ఫిబ్రవరి, తరంగాలు :** రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీల పదవి కాలం పొడిగించిన సందర్భంగా రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావును వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి,రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలకు వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంపీటీసీ స్థానాలను పెంచాలి

### మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ డిమాండ్



**నర్సంపేట ఫిబ్రవరి 14 తరంగాలు:** ఓటర్ల జాబితా ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని ఎంపీటీసీ స్థానాలను పెంచాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఇటికాలపెల్లి మరియు గురజాల గ్రామాల పరిధిలో ఉన్న ఎంపీటీసీ స్థానాలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. రూరల్ మండలంలో ఇటికాల పెల్లి గ్రామంలో 4904 కోట్లు మరియు గురజాల ఎంపీటీసీ పరిధిలో 6029 ఓట్లు ఉన్నాయని ఈ రెండు గ్రామాల పరిధిలో అభివృద్ధి నిధుల కేటాయింపులో ఎంపీటీసీల పరంగా నిధుల కేటాయింపు రెండు గ్రామాలకు అన్యాయం జరుగుతుందని అలాగే అభివృద్ధికి ఆటంకం కలిగే అవకాశం ఉంది కావున ప్రజల సౌకర్యార్థం ఇటుకల పెల్లి మరియు గురజాల గ్రామంలో ఒక్కొక్క ఎంపీటీసీని రెండుగా విభజించాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం మరియు అధికారులు ఎంపీటీసీల విభజన అప్రజాస్వామికంగా ప్రజల అభిప్రాయం పరిగణలోకి తీసుకోకుండా చేశారని దానిని పునర్ పరిశీలన చేసి విభజించాలని సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహారాములు, మోతే పద్మనాభరెడ్డి, మోటూరి రవి, కందుల రాజిరెడ్డి, పుప్పాల భీమయ్య, ధార రాజేందర్, పాసికంటి శంకర్ లింగం తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాల ఆత్మకూరు (ఎం)మరియు మండల విద్యాధికారి కార్యాలయం (ఎంఆర్సీ)ని సందర్శించిన ఏడి(అసిస్టెంట్ డైరెక్టర్)




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మరియు మండల విద్యాదికారి కార్యాలయం (ఎంఆర్సీ) ఆత్మకూరు(ఎం)ను ఏడి(అసిస్టెంట్ డైరెక్టర్) యన్ ప్రశాంత్ రెడ్డి (డిఇఓ కార్యాలయం)యాదాద్రి భువనగిరి సందర్శించడం జరిగినది. ప్రాథమిక పాఠశాల ఆత్మకూరు(ఎం)లొ మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని వంట ఏజెన్సీ మరియు ప్రధానోపాధ్యాయులకు సూచించడం జరిగినది. మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి డిసెంబర్ -2024 వరకు బిల్లులు చెల్లించడం జరిగినదని త్వరలో అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజన నూతన వంట పాత్రలు పంపిణీ చేయడం జరుగుతున్నదని తెల్పడం జరిగినది.

## యాదగిరిగుట్ట పట్టణంలో ద్విచక్ర వాహనంపై పర్యటించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ద్విచక్ర వాహనంపై స్థానిక నాయకులు,కార్యకర్తలతో కలసి పర్యటించారు. పట్టణంలో పలు బాధిత కుటుంబలను పరామర్శించారు, అదేవిధంగా స్థానిక ప్రజలను కలుస్తూ ఆత్మీయంగా మాట్లాడారు. ఈ పర్యటనలో పలు సమస్యలను గుర్తించారు. ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.మరోసారి యాదగిరిగుట్ట పట్టణంలో ఉన్నటువంటి చెరువుకు నీటిని విడుదల చేస్తామని అన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా నూతన బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన ఉట్కూరు అశోక్ గౌడ్కి సన్మానం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో నూతనంగా బిజెపి జిల్లా అధ్యక్షునిగా ఉట్కూరు అశోక్ గౌడ్ మరియు స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా రచ్చ శ్రీనివాస్ నేత ఎన్నికైన సందర్భంలో మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు కళ్లెంశ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు కాగిత బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజపేట నూతన మండల అధ్యక్షులు రమేష్, దొంతు భరత్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, వంగపల్లి బూత్ అధ్యక్షులు సీసా వెంకటేష్ గౌడ్, లక్ష్మణ్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పద్మశ్రీ మంద కృష్ణ మాదిగని సత్కరించిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** ఇటీవల అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డును పొందిన సందర్భంగా మంద కృష్ణ మాదిగని రాష్ట్ర రోడ్లు భవనాలు, ఐటీ ఇన్ఫర్మేషన్ , మున్సిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన కార్యాలయంలో శాలువా కప్పి సత్కరించారు. ఎస్సీ వర్గీకరణ మీద జరిగిన తాజా పరిణామాల మీద ఇరువురు చర్చించుకున్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ శుక్రవారం రోజు విజయవాడ నగరంలోని దుర్గా మాతను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖఃసంతోషాలతో, వర్షాలు కురిసి పాడిపంటలుతో వర్ధిల్లాలి అని దుర్గామాతను మొక్కుకున్నట్లు తెలిపారు.

# అత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**-ముఖ్య అతిధిగా హాజరుకానున్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజు ఆత్మకూరు(ఎం) పట్టణ శాఖ అధ్యక్షుడు పోతగానీ మల్లేశం గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తేది:15-02-2025 శనివారం రోజున ఉదయం 10:00 గంటలకు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జేఏఎస్ గార్డెన్ మరియు ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి , మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ హాజరు కానున్నందున మండల పాక్స్ చైర్మన్, డైరెక్టర్ లు, పాల సంఘం చైర్మన్ లు, డైరెక్టర్లు, దేవాలయ చైర్మన్ లు, డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు,గ్రామా కార్యదర్శులు, బూత్ ఎన్రోలర్లు, అనుబంధ సంఘాలు బీసీ ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సెల్ కార్మిక సంఘాల మరియు మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ముఖ్య కార్యకర్తలు సమావేశానికి రాగలరు అని కోరుతున్నామని మల్లేశం గౌడ్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన ఉట్కూరు అశోక్ గౌడ్ ని సన్మానించిన బిజెపి నాయకులు

**బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో**





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి పార్టీ జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఉట్కూరు అశోక్ గౌడ్ ని బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మురళీధర్ రెడ్డి స్వగృహంలో శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, మన్నెం మల్లారెడ్డి, బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి దయ్యాల కుమారస్వామి యాదవ్, మోత్కూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గుదే మధుసుదన్ యాదవ్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బస్టాండ్ ఆవరణలో పోలీసు శాఖ వారితో అవగాహన సదస్సు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అదేశాల అనుసారం పోలీస్ శాఖ వారి అధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలోని బస్టాండ్ అవరణలో శుక్రవారం రోజు పారా లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలంలు కలిసి డ్రగ్స్, దొంగతనాలు, సైబర్ క్రైమ్, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సురేందర్, హెడ్ కానిస్టేబుల్ జానీ పాష, కానిస్టేబుల్ లింగాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం నాయకుడి జన్మదిన వేడుకలు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శుక్రవారం రోజున బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్ జన్మదిన వేడుకలు నిర్వహించిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్,పరకాల రాంబాబు,తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరా మరమ్మత్తు దృష్ట్యా ఒక్క రోజు నిలుపుదల

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మిషన్ భగీరథ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ పి కరుణాకరన్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో హైదరాబాద్ వాటర్ బోర్డు అధికారులు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు అని కరుణాకరన్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వారు ప్రజలకి, ప్రజా ప్రతినిధులకి మిషన్ భగీరథ నీటి సరఫరాలో భాగంగా గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ ఫేజ్-1లోని కొండపాక పంపింగ్ స్టేషన్ వద్ద ఉన్న 3000 ఎంఎం దయా ఎంఎస్ పంపింగ్ మెయిను 900 ఎంఎం దయా వాల్వులు అమర్చనున్నారు. కావున తేదీ:17-02-2025 సోమవారం రోజున ఉదయం 6 గంటల నుంచి తేదీ:18-02-2025 మంగళవారం రోజున ఉదయం 6 గంటల వరకు ఆ పనులు కొనసాగుతాయి



అని హైదరాబాద్ వాటర్ బోర్డు అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇట్టి మరమ్మత్తుల కారణంగా త్రాగు నీటిని ఈ నెల తేది 17.02.2025 సోమవారం రోజున నిలిపివేయడం జరుగుతున్నదని మిషన్ భగీరథ భువనగిరి డివిజన్ కార్య నిర్వహణ ఇంజనీర్ కరుణాకరణ్ తెలిపారు. దీంతో భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి,బీబీనగర్ ,వలిగొండ, రామన్నపేట(8 గ్రామాలు), పోచంపల్లి (16 గ్రామాలు మరియు మున్సిపాలిటీ కింద కొత్తగా చేరిన 9(గ్రామాలు) మండలాలు మరియు ఆలేరు నియోజకవర్గంలోని ,రాజపేట, ఆత్మకూరు(ఎం), యాదగిరిగుట్ట ,ఆలేరు, గుండాల, తుర్కపల్లి, మోటకొండూరు, బొమ్మలరామారం మండలాలలో గోదావరి నుండి వచ్చే మంచి నీటి సరఫరా చేయలేక పోతున్నామన్నారు. గోదావరి నీటి సరఫరా నిలిపి వేస్తున్నందున ప్రజలు గమనించాలని పి కరుణాకరన్ తెలియజేశారు.

# రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి





**-రాష్ట్ర ప్రధానకార్యదర్శి పైళ్ళ ఆశయ్య డిమాండ్**

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం అవనగంటి స్వామి అధ్యక్షతన దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలన్నిటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉపాధి కల్పన వృత్తి ఆధునీకరణకు నిధులు కేటాయిస్తామని ప్రతి జిల్లాకు 10 కోట్లతోటి మోడ్రన్ ధోబి ఘాట్లు నిర్మిస్తామని, వృత్తిదారులందరికీ రూ.10 లక్షల తోటి రుణాలు అందిస్తామని పెన్షన్, రక్షణ చట్టం, రజక ఫెడరేషన్కు పాలకవర్గం తదితర హామీలన్నిటిని వెంటనే నెరవేర్చి వృత్తిదారులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ బోలగాని జయరాములు మాట్లాడుతూ వివిధ వృత్తులకు ప్రభుత్వ హామీలను అమలు పరచాలని స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు 42 శాతాన్ని వెంటనే అమలు చేసి, ఏబిసిడి వర్గీకరణ చేసి అందరికీ అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయినా వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఆవనగంటి స్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు వడ్డేమాన్ బాలరాజ్, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, ఎలిమినేటి నగేష్ ,వడ్లకొండ రమేష్, నమిలే కరుణాకర్, పొన్న ఉప్పలయ్య, బొడిగె నరసింహ, ఐతరాజు రాములు, పొడాల బిక్షపతి, భువనగిరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం





**-ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని విస్తృతంగా ప్రజలోకి తీసుకొని పోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సూచించారు. ఈ మేరకు శుక్రవారం రోజు వైఎస్ఎన్ గార్డెన్లో నిర్వహించిన ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ వివిధ శ్రేణులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పతాకాలు నేరుగా ప్రజలకు అందేటట్లు ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.స్థానిక సంస్థల టికెట్ల కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల ఇండ్ల చుట్టూ తిరుగుతూ పైరవీలు చేయడం మాని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు. పైరవీలు చేస్తే టికెట్లు రావన్నారు. క్యాడర్లో చిన్న చిన్న మనస్పర్ధలను పక్కనపెట్టి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.మండల స్థాయి నుండి బూత్ లెవల్ వరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడుతాల వారిగా లబ్ధిదారులకు అందజేస్తోందని, రైతు భరోసా,రైతు భీమా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు, గృహజ్యోతి,రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్,500 కే గ్యాస్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాళ్ళన్నారు. కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు.

# జననీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్టు-2025 బ్రోచర్ను ఆవిష్కరించిన కలెక్టర్ హనుమంతరావు

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ సౌజన్యంతో ఆలేరు పట్టణంలోని విఆర్ జూనియర్ కాలేజీ కేంద్రంగా తేదీ: 22-02-2025 శనివారం రోజున 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల టాలెంట్ ని వెలికి తీసేలా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్-2025 పరీక్ష బ్రోచర్ను శుక్రవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆవిష్కరించడం జరిగింది.ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కె కమలాకర్, జెఎస్ఎస్ సంస్థ చైర్మన్ మైదం భాస్కర్, జెఎస్ఎస్ సంస్థ ప్రెసిడెంట్ పేరపు ఆనంద్, జెఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి మద్దూరి శ్రీకాంత్, జెఎస్ఎస్ సంస్థ సభ్యులు జూకంటి సంపత్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# మహా శివరాత్రికి ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

## -వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్ ప్రతినిధి,14 ఫిబ్రవరి,తరంగాలు :** మహా శివరాత్రి పండగ పర్వదినం నేపథ్యంలో ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. ఈనెల 26 వ తేది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్ల పై శుక్రవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృత చర్యలు చేపట్టాలని అన్నారు. వరంగల్ లోని ఆలయాల్లో దేవాదాయ శాఖ ద్వారా కాశీ విశ్వేశ్వరస్వామి, స్వయంభూ దేవాలయం, ఆకారపు బొమ్మలగుడి, దుర్గేశ్వరాలయం, భోగేశ్వసరాలయం తదితర ఆలయాల్లో ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం,సామూహిక బిల్వార్చన, రుద్ర హోమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్‌మెంట్,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తాగునీరు వసతి,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు,చలువ పందిళ్లు,తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయాల ప్రాంతం లో గల అప్రోచ్ రోడ్లు సరిగా ఉన్నాయో లేదో క్షేత్ర స్థాయి లో పరిశీలించి మరమత్తులు చేపట్టాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా,ఆలయాల వద్ద వైద్య శిబిరాలు,అగ్నిమాపక నిరోధకాలు, తగినంత బందోబస్తు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సునీత,ఈఓ రత్నాకర్ రెడ్డి,ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు,బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు మహేందర్,శ్రీనివాస్ ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ,పోలీసు ఎస్ ఐ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కుల-మతాంతర వివాహితులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

## -కే వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్





**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** కుల మతాంతర వివాహితుల ఆత్మీయ సమ్మేళనములో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కే వి పి ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కే,వి,పీ,ఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కుల మతాంతర వివాహాల ఆత్మీయ సమ్మేళన సభను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయం రామ్ నగర్ లో నిర్వహించారు,ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సంపత్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ ఈ భారత దేశంలో మాత్రమే ఉందని ఈ దేశంలో ఏ దిక్కు నిలబడి చూసినా మన కంటికి కనబడేది కులం అని, కులం పునాదులపై ఒక జాతిని గాని ఒక నీతిని గాని నిర్మించలేరని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అప్పుడే చెప్పారు,క్యాన్సర్ జబ్బు కంటే అతి భయంకరమైన ఈ కుల వ్యవస్థ ఈ దేశంలో అంతం కావాలంటే కుల మతాంతర వివాహాలు చేసుకుని రక్తసంకరీకరణ ద్వారా కొంతమేరకు ఈ భయంకరమైన నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను తగ్గించవచ్చని అంబేద్కర్ గారు భావించారు, అందుకే కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించి స్వయంగా తాను కూడా కుల మతాంతర వివాహం చేసుకున్నారు,నేడు కుల వ్యవస్థ జడలు విప్పుకొని తన వికృత ఆనందం కోసం చిన్న కులాలపై దాడులు దౌర్జన్యాలు చేస్తుందని, మహిళలపై అత్యాచారాలు, హత్యలు అనేక రేట్లు పెరిగిపోయాయని,ముఖ్యంగా కుల మతాంతర వివాహాలు చేసుకున్న జంటలను అంగీకరించని కుటుంబాలు వారిని వెంటాడి దారుణంగా హతమారుస్తున్నారని, కొందరు కుల పిచ్చి గాళ్లు సొంత బిడ్డలను కూడా కాటికి పంపుతున్న ఈ రోజుల్లో కుల మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం రక్షణ చట్టం ఏర్పాటు చేసి అలాంటి దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని, ప్రేమ వివాహం చేసుకున్న ఇరు కుటుంబాల వారికి కౌన్సెలింగ్ సెంటర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి నెల చివరి రోజున అన్ని గ్రామాలలో కుల వ్యవస్థ అంతమందించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సహ పనికి భోజనాలు ఏర్పాటు చేయాలని,కుల మతాంతర వివాహితులకు ప్రోత్సాహకంగా 2.50 లక్షల రూపాయలను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి దరఖాస్తు దారులకు వెంటనే నిధులు విడుదల చేసి వారికి నగదు ప్రోత్సాహకాలు అందించి వారిని ఆదుకోవాలని, విద్య, ఉద్యోగాల్లో వారికి రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటి అన్ని రకాల సౌకర్యాలు సంక్షేమ పథకాలు మొదటిగా కుల మతాంతర వివాహాలు చేసుకున్న వారికే కేటాయించాలని, కుల మతాంతర వివాహితుల సంక్షేమం కోసం ఈ దేశంలో కుల మత అంతరాలు లేని సమసమాజ స్థాపన కోసం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కుల మతాంతర వివాహితుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ముడుసు నారాయణ, అధ్యక్షులు,ఇస్లావత్ రవీందర్ మాట్లాడారు,కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గబ్బెట రామ్ కుమార్,జిల్లా నాయకులు రేణుకుంట్ల చందర్,ఆలకుంట మల్లయ్య, ఎనగందుల మనోహర్,కులమతాంతర, వివాహితులు గుర్రం రోజా- రమేష్,బొక్కల ప్రదీప భువన్ కుమార్,తుపాకుల మమత సుధాకర్,మేకల ఉదయ రేఖ అరవింద్,బచ్చలి నవనీత నవీన్,సుంచు సంపూర్ణ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కె యు వి సి ప్రతాప్ రెడ్డి,రిజస్ట్రార్ రామచంద్రం, ఓ ఎస్ డి మల్లారెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసిన

## -ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ విభాగాధిపతులు, పరిశోధక విద్యార్థులు




**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల నవంబర్/డిసెంబర్ 2025 లో జరిగే స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ, జేఎన్టీయూహెచ్ అనుబంధ ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ విభాగాధిపతులు,పరిశోధక విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె ప్రతాప్ రెడ్డి,రిజస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం,ఓ ఎస్ డి మల్లారెడ్డి లను కలిసి సంఘీభావం ప్రకటించి హర్షం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్ డాక్టర్ జేవిఆర్,డాక్టర్ నేరెళ్ల రఘునందన్, డాక్టర్ కమల్ యాదవ్,డాక్టర్ కర్క శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ బాబురావు,డాక్టర్ శ్రీధర్ బాబు,డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ రెడ్డి సునీల్,డాక్టర్ శ్రవణ్, డాక్టర్ అల్లి రమేష్,డాక్టర్ సందీప్,డాక్టర్ అఫ్జల్,డాక్టర్ హఫీజ్,డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ బొమ్మ రమేష్,డాక్టర్ సాంబశివరావు,డాక్టర్ బస్వరాజ్, అమ్మ వేణు తదితరులు పాల్గొన్నారు..

# చిలుకూరు దేవస్థానం ప్రధాన అర్చకులు రంగరాజన్ ని పరామర్శించిన మంద కృష్ణ మాదిగ

## మీరు రావడం వెయ్యేనుగుల బలం మంద కృష్ణ మాదిగతో రంగరాజన్ మాట



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరులో గల బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ ఇటీవల దాడికి గురి కాగా ఎంఆర్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ శుక్రవారం రోజు వారిని పరామర్శించడం జరిగింది. రంగరాజన్ తో మాట్లాడి సంఘటన జరిగిన తీరును వివరాలు తెలుసుకున్నారు. వారికి మనోధైర్యంతో ఉండాలని మంద కృష్ణ మాదిగ తెలిపారు.

# నూతన వధువరులను ఆశీర్వధించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే

## గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ఇమ్మడి నరసింహా రెడ్డి గార్డెన్లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వధించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. వీరితోపాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ డి ఎల్ సి ఇ డైరెక్టర్ సురేష్ లాల్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎల్ ఎస్ పి ఎస్ నేతలు



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి ఇ నూతన డైరెక్టర్ గా నియమితులైన ప్రొఫెసర్ సురేష్ లాల్ కి ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బానోతు గోవింద్ నాయక్,లంబాడా స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నేతావత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేనిర్మాణానికి రైతులు తమ భూములు అందించి సహకరించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ ప్రతినిధి,14 ఫిబ్రవరి,తరంగాలు:** గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి రైతులు తమ భూములు అందించి సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి గ్రీన్ ఫిల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణానికి భూ సేకరణ కొరకు సంగెం గ్రామానికి చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి,తహసిల్దార్ రాజ్ కుమార్ పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా కలెక్టర్ మాకు రహదారి సౌకర్యం కల్పించండి

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 (తరంగాలు)**

ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను కలిసి కేటీఆర్ కాలనీవాసులకు రహదారి సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించనైనది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోంద్ర ఎల్లయ్య మాట్లాడుతూ. 2016 ఫిబ్రవరి 2 వ తేదీన ఇల్లు లేని నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలకు చెందిన నిరుపేదలను సమీకరించి అప్పటి ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి విజ్ఞప్తి చేయగా అప్పటి స్థానిక ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, అప్పుడు జిల్లా కలెక్టర్ ప్రీతి మీనా తో సంప్రదింపులు జరిపి మేము నివాసం ఉంటున్న 281/3, 281/1 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిని ఎంఏ సయ్యద్ పేరున అసైన్డ్ అయి ఉన్నందున అట్టి ఖాళీగా ఉన్న భూమిని ఇల్లు లేని నిరుపేదలైన మాకు భూదానం 4 ఎకరాలు రాయించి ఇచ్చినారు. అట్టి భూమిలో రూములు నిర్మించుకొని జీవించుచున్న మాకు మున్సిపల్ శాఖ వారు ఇంటి నెంబర్లు ఇచ్చి మిషన్



భగీరథ నీళ్లు,సిసి రోడ్ల నిర్మాణం చేయించినారు. 2016 నుండి నేటి వరకు వేరే వారి పట్టా భూమి నుండి నడిచినాము. అట్టి భూమి యజమానులు దారిని మూసివేయగా మేము వెనక భాగాన ఉన్న చెరువు భాగాన నడిచిన పరిస్థితి మాకు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమి 281/4, 281/5 సర్వే నెంబర్ గల పమ్మి కృష్ణమూర్తి వారసుల నుండి సుమారు 100 మీటర్ల పొడవు 24 ఫీట్ల వెడల్పు రహదారి సౌకర్యం కల్పించమని ఆ భూమి యజమానిని ఎన్నిసార్లు బ్రతిమాలిన వారు పట్టించుకోవడం లేదు గత రెండు నెలల క్రితం ప్రస్తుత ప్రభుత్వం వారు 10 లక్షల రూపాయలతో విద్యుత్ సౌకర్యం కల్పించినారు. ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు విన్నవించిన ఫలితం లేదు రహదారి సౌకర్యం లేక సుమారు 150 కుటుంబాల వారిమి చాలా ఇబ్బందులకు గురవుతున్నాము. దయచేసి జిల్లా కలెక్టర్ స్పందించి కాలనీ వాసులకు వెంటనే రహదారి సౌకర్యం కల్పించాలని లేనిచో దశల వారిగా ఆందోళనలు, నిరాహార దీక్షలు చేపడతామని తెలియజేస్తున్నాము. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో పులి శ్రీను, నీరుడు బాలరాజు, దేవి ఉపేందర్, దేశబోయిన సతీష్, అవారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ ఫెడ్ నాఫెడ్ ద్వారా కనీస ధరకు మిరప పంటను కొనుగోలు చేయాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 (తరంగాలు)**

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మిరప పంటను మార్క్ఫెడ్, నాఫెడ్ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కురవి శివారులలో మిరప కల్లాలను సిపిఐ బృందం సందర్శించి మిరప పండించిన రైతాంగం తో మాట్లాడి మిరప పంట పండించడానికి రైతాంగం ఎకరాకు లక్ష నుండి 1,50,000 పెట్టుబడి పెట్టి పంట పండించి మార్కెట్ కి తీసుకపోగా మునుపెన్నడూ లేని విధంగా 10 ,12 వేల రూపాయలకు కొనుగోలు చేయడం తో రైతాంగం విలవిలలాడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం విచారకరమని, ఇప్పటికైనా ప్రభుత్వాలు సమన్వయంతో ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కింటా మిర్చికి 20 నుండి 25 వేల రూపాయలకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, గజ్జి చంద్రయ్య, జిన్నె సూర్యనారాయణ, కందుల శరత్, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ము రమేష్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



**నెక్కొండ ఫిబ్రవరి 14 ( తరంగాలు):**

నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ పెళ్లి రోజు వేడుకలకు వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ముఖ్య అదితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్టింగ్ చేసి కొమ్ము రమేష్ యాదవ్, దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ జడ్పీటీసి సరోజ హరికిషన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొణిజెటి బిక్షపతి,కారింగుల సురేష్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ విరభద్రం,మాజీ సర్పంచ్ బాధవత్ స్వరూపరవి, నాయకులు బక్కి కుమారస్వామి,మాతంగి రాజు, చెరుకు లెనిన్,మాతంగి కళ్యాణ్,బానోత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రిని కలిసి సమస్యలు వివరించిన-గంగు ఉపేంద్ర శర్మ

-తెలంగాణ దేవాలయాలను ఆధ్యాత్మిక నిలయాలుగా చేస్తాం-మంత్రి కొండా సురేఖ



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను వారి స్వగృహంలో కలిసి దేవాదాయ శాఖలో ఉన్న సమస్యలు పరిస్థితుల పై విన్నవించిన వేయి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి భక్తులకి భగవంతునికి అనుసంధానంగా దేవాలయాల్ని మారుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దేవాలయాలకు ఉన్నటువంటి భూములని అన్యాక్రాంతం కాకుండా వాటి రక్షణకు,పరిరక్షణకు రాష్ట్ర స్థాయి లో ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్యాక్రాంతమైన భూములను కూడా దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చి వాటిని కూడా దేవాలయాలకు స్థిరమైన ఆదాయం వనరుగా మార్చడానికి ప్రణాళిక ఉందని,దానిలో భాగంగా దేవాదాయ శాఖకు ఉపయోగంలో లేని భూములను మొదటి విడతలో సోలార్ పవర్ ప్లాంట్స్ కి ఏర్పాటు చేసి సంబంధిత దేవాలయానికి స్థిరమైన ఆదాయ వనరుగా మార్చే సదుద్దేశంతో ఉన్నామని దేవాలయాల్లో భక్తులు కొట్టే కొబ్బరి కాయలను కూడా సేకరించి శుద్ధమైన పవిత్రమైన కొబ్బరి నూనెను తెలంగాణ సమాజం అంతటికి కూడా అందించేందుకు దాన్ని కూడా ఒక ఆదాయ వనరుగా మార్చేందుకు కావలసిన ప్రణాళిక పరిశీలిస్తున్నట్టు తెలిపారు. దేవాలయ వ్యవస్థలలో వివిధ సమస్యలన్ని కూడా తన దృష్టిలో అన్ని ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి కావాల్సిన అన్ని చర్యలు చేపడతానని ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం పొడిగింపు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 (తరంగాలు)**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం. హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం. ఈ సందర్భంగా బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాల పదవి కాలం పొడగించినందుకు ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సీతక్క,జిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకరాలకు ధన్యవాదాలు, రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని తెలిపారు..

## నేరేడు మొక్క నాటిన మన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**నెక్కొండ,ఫిబ్రవరి 14( తరంగాలు):**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా పోలిశెట్టి భాను ప్రకాష్ ఎన్నికైన సందర్భంగా వారిచే నెక్కొండ పట్టణం రాజీవ్ నగర్ కాలనీలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య, నేరేడు పండ్ల మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య, మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే మూలాధారం పర్యావరణం పరిరక్షణకు మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకొని చెట్లను పెంచి కాపాడడం వల్ల అవి మనలా రక్షిస్తాయి అన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడడానికి నాటిన ఈ మొక్క ఫలం వృక్షం కావాలని మానవాళి పశుపక్షాదులకు గాలి నీడ ఆహారం అందించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డూరి కుమార్,సింగం కర్ణాకర్ జంజాల యాకూబ్, కొలకనూరు శంకర్,మోటం కిట్టు,పోలిశెట్టి విజయ్,మోతే రమేష్,రామగిరి రాజు,సింగం కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడకల గదుల పనులు పరిశీలన





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 (తరంగాలు)**

శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో చిన్న గూడూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ , మండల ప్రాథమి పాఠశాల, నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదుల పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు సబ్జెక్టులవారిగా ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు, మన ఊరు మనబడి,కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు. సూచించారు, పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు పట్టికలను రికార్డులను పరిశీలించారు, పాఠశాల ఆవరణంలో ప్రతినిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని షెడ్యూల్ ప్రకారం సానిటేషన్ నిర్వహించాలన్నారు, నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు,ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ షేక్ మహబూబ్ అలీ, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు, మండల పంచాయతీ విస్తరణ అధికారి రజిని, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## దురాజుపల్లి శ్రీ లింగమంతుల పెద్దగట్టు జాతరకు ప్రత్యేక బస్సులు



**నల్గొండ, 14ఫిబ్రవరి, తరంగాలు :**

తెలంగాణ రాష్ట్రంలో రెండేండ్లకు ఒకసారి జరిపే రెండవ అతిపెద్ద జాతరైన దురాజుపల్లి శ్రీ లింగమంతుల పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 16వ తేది తెల్లవారుజామున ప్రారంభమై ఈ నెల 20వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ లింగమంతుల జాతర(పెద్దగట్టు)కు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. భక్తుల ప్రయాణ సౌకర్యార్థం ఈ జాతరకు సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఉమ్మడి నల్గొండ రీజినల్ మేనేజర్ కె. జానిరెడ్డి శుక్రవారము ఒక ప్రకటనలో తెలిపారు. రెండేండ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు టి.జి.ఎస్.ఆర్.టి.సి. ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. భక్తుల రద్దీని బట్టి బస్సులు పెంచే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీజీఎస్ఆర్టిసి బస్ లలో ప్రయాణం చేయండి మీ ప్రయాణాన్ని సుఖమయం చేసుకోండని అన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు శాఖ చర్యలు





**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 14(తరంగాలు) ఖమ్మం :**
వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల కట్టడికి తీసుకుంటున్న ప్రత్యేక చర్యలలో భాగంగా వేగాన్ని నియంత్రించేందుకు150 సోలార్ బ్లింకింగ్ బారికేడ్స్, అదేవిధంగా పోలీస్ శాఖలో ఎవిడెన్స్ ఆధారిత పోలీసింగ్ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ కు కొత్తగా రెండు కంప్యూటర్ ట్యాబ్‌లను అందజేశారు. 10 డిజిటల్ కెమెరాలు, 27 బ్రీత్ ఎనలైజర్, 60 కంప్యూటర్ ట్యాబ్‌లు, 02 స్పీడ్ లేజర్ గన్స్, ఇతర పరికరాల తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్లో అందుబాటులో తీసుకొచ్చినట్లు తెలిపారు.ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణకు సోలార్ బ్లింకింగ్ బారికేడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు నిరంతరం డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాని పోలీస్ అధికారులకు ఆదేశించిట్లు తెలిపారు. తప్పు చేసిన వారు చట్టం నుండి తప్పించుకోకుండా పోలీస్ శాఖలో ఎవిడెన్స్ ఆధారిత పోలీసింగ్ లో భాగంగా కేసుల విచారణ, డయల్ 100 కాల్స్ స్పందనతో పాటు వీడియో, ఫోటోగ్రాఫీ ఎవిడెన్స్ వచ్చే విధంగా ప్రతి పోలీస్ స్టేషన్ కు కొత్తగా రెండు కంప్యూటర్ ట్యాబ్ లు అంజేసినట్లు తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా వేసేందుకు డిజిటల్ కెమెరాలు ఉపయోగించాలని పోలీస్ అధికారులు సూచించారు. రహదారులపై వేగంగా దూసుకెళ్తున వాహనాలను కట్టడి చేసేందుకు స్పీడ్ లేజర్ గన్స్ ను ఖమ్మం రూరల్ ,వైరా డివిజన్ ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీటు బెల్టు ధరించాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తూ..అసాంఘిక కార్యాకాలపాలు,నేరాల నియంత్రణ, సైబర్ నేరాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల కట్టడికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ప్రశ్నించిన జర్నలిస్టుపై దాడి

**-మేము ఏం చేసిన చూడాలి కానీ ప్రశ్నిచోద్దు**
**-ప్రశ్నిస్తే దాడులు చేస్తాం**
**-సొసైటీ చైర్మన్ మురళీధర్**




**నల్లబెల్లి / ఫిబ్రవరి 14 తరంగాలు:**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం అర్షనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పి ఎ సి ఎస్ ఫంక్షన్ హాల్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక మహాజన సభ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి పత్రిక విలేకరులను అనుమతించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డి సి ఓ ఆఫీస్ నుండి అసిస్టెంట్ రిజిస్టర్ హాజరు అయ్యారు. గతం లో సొసైటీలో రైతులకు జరిగిన అన్యాయం గురించి 51 ఎంక్వయిరీ ఏమైందని సదరు జనవాణి రిపోర్టర్ అడగగా అధికారి ఏం సమాధానం చెప్పకుండా వెళ్తుంటే రిపోర్టర్ రైతులు మీ సమాధానం కోసం ఎదురుచూస్తున్నారు అని ప్రశ్నిస్తుండగా సొసైటీ చైర్మన్ చెట్టుపెల్లి మురళీ కలుగా జేసుకొని నువ్వు ఎవడురా అడగటానికి చేతి వేళ్ళు చూపిస్తూ బెదిరించారు,అతని తమ్ముడు చేటుపల్లి దామోదర్ జర్నలిస్టు పై చేయి వేసి నెట్టేస్తూ,వెనక్కి తోసారు నీకు ఎక్కువ అయితంది నీ సంగతి చెబుతా అని దుర్భిషలాడాడు. ఇలా జర్నలిస్టు ల పై దాడి చేయడం ఏంటి అని ప్రశించిన జనవాణి రిపోర్టర్ ను,నువ్వు ఏం చేయలేవు ఇక్కడనుండి వెంటనే వెళ్ళిపోవాలి అని బెదిరించరని. సదరు జర్నలిస్టు నా పై దాడి చేసిన వారిని శిక్షించి న్యాయం చేయాలని నల్లబెల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయటం జరిగింది.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు





**వర్ధన్నపేట,14ఫిబ్రవరి, తరంగాలు**
పద్మశాలి సంఘం వర్ధన్నపేట ఆధ్వర్యంలో ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఈగ మల్లేశం నివాసంలో పద్మశాలి సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పెద్దూరి సంజీవ రావు,మండల అధ్యక్షులు రాంచందర్, పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజు కుమార్ ల ఆధ్వర్యంలో కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈగ మల్లేశం సోదరుడు ఈగ దామోదర్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, వర్ధన్నపేట పట్టణ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు





**వర్ధన్నపేట,14ఫిబ్రవరి, తరంగాలు :**
అయ్యప్ప సేవా సమితి ఇల్లంద వారి ఆధ్వర్యంలో ఘనంగా ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు నిర్వహించారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ ఆఖేరు వాగు ఒడ్డున గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో మాజీ సర్పంచ్,అయ్యప్ప సేవా సమితి ప్రతినిధి పెంచాల కుమారస్వామి ఆధ్వర్యంలో కేంద్రం ఖాదీ,చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పెంచాల కుమారస్వామి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాంపల్లి యాకయ్య,ఆభర్ల సాయిలు,పెదగోని కవిరాజు, పోలేపల్లి శ్రీను,సట్ల సుభాష్,బూడిద రమేష్,అడుప రాజు,అమరావతి రాజు,కావటి రాజు,సమ్మెట రాజు, సుంకరి ప్రశాంత్,సట్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం

**-ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుడు గోపాల వెంకటరెడ్డి కుటుంబాన్నికి 36,వేల ఆర్థిక సాయం**



**కేసముద్రం,ఫిబ్రవరి 14, (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ,కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో కొద్దిరోజుల క్రితం ధన్నసరి గ్రామంలో మరణించిన గ్రామీణ వైద్యుడు కీ,శే,గోపాల వెంకటరెడ్డి గారి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కమిటీ అధ్యక్షులు గౌరోజు రవీంద్ర చారి ,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్ , మండల కమిటీ అధ్యక్షులు పిల్లి శ్రీనువాస్, చిత్రపటానికి ఘన నివాళులు అర్పించినారు. మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ధైర్యం చెప్పి ఓదార్చినారు. అదేవిధంగా సంఘం నుండి ఆర్థిక సహాయంగా 36,వేల రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ బాండును మృతుని సతీమణికి అందజేశారు. మండల కమిటీ అధ్యక్షుల వారు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు ఎవరికైనా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అందరం ఐక్యంగా ఉండి బాధితులకు అండగా ఉందామని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏకాంతం ,మండల కార్యదర్శి భాస్కర్ ,సీనియర్ వైద్యులు వెంకట్ రెడ్డి ,నాగిరెడ్డి ,వేణు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మిత్రుడు వంగపండ్ల రాజు భరోసా



**చెన్నారావుపేట ఫిబ్రవరి 14 (తరంగాలు):**
వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం సరోజినీ దేవి రోడ్డు లో నివాసం ఉంటూ ఆటో మెకానిక్ గా పనిచేస్తున్న పుల్లూరి కర్ణాకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన కర్ణాకర్ మిత్రుడు వంగపండ్ల రాజు బాధిత కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మిత్రుల సహకారంతో 16,300 రూపాయలు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణాకర్ నిత్యం జీవన ఉపాధి కోసం ఆటో మెకానిక్ గా పని చేసుకుంటూ అందరితో కలివిడిగా ఉండే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు.మిత్రుడి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులందరికీ రాజు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆకుల మహేందర్,వైనల రాజేష్, గుర్రం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు

**ఫిరంగి గడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**





**వర్ధన్నపేట,14ఫిబ్రవరి, తరంగాలు :**
ఫిరంగి గడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఫిరంగి గడ్డ ప్రాంతంలో యూత్ అసోసియేషన్ నాయకులు బక్కతట్ల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బక్కతట్ల శ్రీనివాస్,పూజారి మాస్టర్ శ్రీను,పూజారి శ్రీనివాస్,బొంత యాకాంభ్రం, రామగిరి వేణు,వడ్లకొండ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## 15 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న రెవెన్యూ అధికారులు



**కేసముద్రం, ఫిబ్రవరి 14, ( తరంగాల)**
కేసముద్రం మండలం మహమూద్ పట్నం శివారులోని వీరాంజనేయ రైస్ మిల్లులో శుక్రవారం రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు.ఈడుల్లో 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. పక్క గ్రామంలోని ఓ రేషన్ డీలర్ నుండి 15 క్వింటాళ్ల బియ్యం వీరాంజనేయ రైస్ మిల్లుకు తరలిస్తున్నారని సమాచారం తెలియడంతో దాడులు నిర్వహించామని “తెలిపారు. ఈ రేషన్ బియ్యాన్ని మిల్లు నిర్వాహకులు నూకలుగా పట్టి విక్రయిస్తున్నారని తెలిపారు. మిల్లు పై 6ఏ యజమానిపై కేసు నమోదు చేసి బియ్యాన్ని సీజ్ చేసి ఎంఎల్ పాయింట్ కు తరలించామని తెలిపారు.

# మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించాలి

-మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

తరంగాలు : మారేడ్పల్లి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఈ నెల 17 వ తేదీన అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ నెల 17 వ తేదీన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తెలంగాణ భవన్ లో కెసిఆర్ జన్మదిన వేడుకల ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సనత్ నగర్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 వ తేదీన పార్టీ శ్రేణులు మీమీ ప్రాంతాలలో కెసిఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కటింగ్, పండ్ల పంపిణీ, ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు ఘనంగా జరపాలని చెప్పారు. తెలంగాణ భవన్ లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీమంత్రి హరీష్ రావు లతో పాటు రాష్ట్రంలో ని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యే లు, కార్పొరేటర్ లు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీ లు, మాజీ ఎమ్మెల్సీ లు, మాజీ ఎమ్మెల్యే లు, పార్టీ నాయకులు హాజరవుతారని వివరించారు. వేడుకలలో కేక్ కటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, కెసిఆర్ జీవిత, రాజకీయ ప్రస్థానాన్ని వివరించేలా రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీ ని ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ ల నుండి పెద్ద సంఖ్యలో జన్మదిన వేడుకలకు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మీ, టి. మహేశ్వరి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, అమీర్ పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి సంతోష్ మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్...



మెదక్,తరంగాలు :

మెదక్,రామాయంపేట మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, సమీక్ష సమావేశం నిర్వహించినారు.ఆయా శాఖలకు సంబంధించి వివిధ దశలలో ఉన్న పెండింగ్ పనులను వాటి పురోగతిని సమీక్షించరు సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో మెదక్, రామాయంపేట,మున్సిపల్ కమిషనర్ పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు

# న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా విధులను బహిష్కరించిన చౌటుప్పల బార్ అసోసియేషన్

తరంగాలు :యాదాద్రి భువనగిరి జిల్లా,

న్యాయవాదులురంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తి పై దాడికి నిరసనగా ఈరోజు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించడం జరిగింది. ఇలాంటి దాడులు జరగకుండా ఉండాలంటే వెంటనే కఠినమైన చట్టాలు రూపొందించాలని అదేవిధంగా న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమల్లోకి తీసుకురావాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు తాడూరు పరమేష్, ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, కోశాధికారి పడమటి




మహిపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ జిల్లా రమేష్ ,లేడీ రిప్రజెంటేటివ్ అల్లి స్వాతి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ జక్కర్తి శేఖర్ సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలం, ఎస్సార్ బిక్షపతి, తడక మోహన్, పాల పరమేష్,



చామట్ల జంగయ్య, ఎండి ఖయ్యూం, దేశ బోయిన శ్రీశైలం, మేడి సత్యనారాయణ, జ్యోతి, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఆంగ్ల భాషా దినోత్సవం



నాగార్జునసాగర్, తరంగాలు :

నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకులంలో శుక్రవారం ఆంగ్లభాషా దినోత్సవం ప్రిన్సిపల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, వకృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ గాయత్రి,ఆంగ్ల ఉపాధ్యాయులు మల్లికార్జున రావు, శివయ్య, కిరణ్,శ్రావణి,పద్మ పీడీలు అరుణ, జ్యోతి, పి.ఈ.టి నరసింహ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖమ్మం కోదాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

పల్టీ కొట్టిన డీసీఎం,ఇద్దరు మృతి



ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 14(తరంగాలు)

ఖమ్మం : ఖమ్మం కోదాడ నేషనల్ హైవేపై గోకినపల్లి గ్రామంలోని ఓ గ్రానైట్ ఫ్యాక్టరీ నుండి గ్రానైట్ రాళ్లను డీసీఎం వాహనం లో ఖమ్మం తరలిస్తున్న క్రమంలో ముదిగొండ గ్రామ సమీపంలో హైవేపై డీసీఎం టైర్లు పగలడంతో డీసీఎం పల్టీ కొట్టింది.వాహనంలో ఉన్న గ్రానైట్ కూలీలపై డీసీఎంలో ఉన్న రాళ్ళు మీద పడడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా టిడిపి ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం పుట్టినరోజు వేడుకలు



తరంగాలు : యాదాద్రి భువనగిరి

చౌటుప్పల్ మండల పట్టణ కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజున చౌటుప్పల్ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీ వర్కల వెంకటేశం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య శాలువా కప్పి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. నాయకుల సమక్షంలో వర్కాల వెంకటేశం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి మరియు మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య , మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్,టీడీపీ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్,గుమ్మడి అంజిరెడ్డి, పోలజు గోవిందా చారి, యాట వెంకటేశం,తడక కోటేశ్వర్,సిలివేరు రాజు,చిన్నం కృష్ణ,బొదుల గణేష్,తురిపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి దేవాలయ శంకుస్థాపన



నాంపల్లి,తరంగాలు :

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో స్థానిక పెద్ద మనుషుల ఆధ్వర్యంలో శుక్రవారం సీతా రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి, శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువ నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొని మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందులు కలవకుండా స్వామివారి దేవాలయం నిర్మాణ పనులు కొనసాగాలని అందుకు స్థానికులు సహకరించాలని ఈ సందర్బంగా కోరారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెన్నారావుపేట ఫిబ్రవరి 14 (తరంగాలు)

నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన కర్దూరి కోమాల-రాజు దంపతుల కూతురు మహేశ్వరి-రవి లా రిసెప్షన్ వేడుక సంగెం మండలం కొత్తపల్లె గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ ప్రమాణస్వీకారం.

తరంగాలు :యాదాద్రి భువనగిరి జిల్లా,

హైదరాబాద్ లోని గాంధీభవన్ లో శుక్రవారం రోజున జరిగిన యువజన రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు పాల్గొన్నారు.రేవంత్ రెడ్డి గారి సమక్షంలో సమక్షంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. మునుగోడు నియోజకవర్గానికి చెందిన పెద్దగోని మౌనిక గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ... యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వారే ఈరోజు కీలకమైన పదవులలో ఉన్నారని, యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మ లాంటిదని, యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలనీ యువజన కాంగ్రెస్ నాయకులకు రేవంత్ రెడ్డి గారు తెలియజేసారు.






# చీరలో నాని హీరోయిన్ అందాల విందు

2019లో నాని గ్యాంగ్ లీడర్ సినిమాతో తెలుగు అభిమానులను పలకరించిన ఈ ముద్దుగుమ్మ తర్వాత, శ్రీకారం, సరిపోదా శనివారం సినిమాల్లో నటించి మెప్పించింది.ఇందులో మరోసారి హీరో నాని సరసన సరిపోదా శనివారం సినిమాలో నటించి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అయితే సినిమా హిట్ అయినా ఈ బ్యూటీకి మాత్రం తెలుగులో ఆశించిన రేంజ్ లో అవకాశాలు రాలేదనే చెప్పాలి.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తమిళ చిత్రాలతో ఫుల్ బిజీగా ఉంది. అంతే కాకుండా తెలుగులో కూడా ఓ సినిమా చేస్తున్నట్లు సమాచారం.అయితే ఈ నటి ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ, ఎప్పటికప్పుడు తన హాట్ హాట్ ఫొటో షూట్స్‌తో కుర్రకారు మనసు దోచేస్తుంది. తాజాగా ఈ అమ్మడు చీరలో తన అందాలతో కుర్రకారుకు విందు ఇచ్చింది.నెట్టెడ్ వైట్ శారీ కట్టుకొని, చమ్కీలతో చాలా కలర్ ఫుల్‌గా కనిపించింది. ఈ చీరలో ఈ అమ్మడు చూడ ముచ్చటగా కనిపస్తుంది. దీంతో ప్రస్తుతం శారీలో ఈ అమ్మడు అందానికి తన ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. చీర కట్టులో చూడ ముచ్చటగా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. కాగా, ఈ ఫొటోస్ పై మీరు కూడా ఓ లుక్ వేయండి.






# ఆకట్టుకుంటున్న హరిహరవిరమల్లు పోస్టర్

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న ప్రాజెక్టులలో హరిహర వీరమల్లు ఒకటి. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇప్పటికే మాట వినాలి అనే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా సెకండ్ సింగిల్ అప్‌డేట్‌ను పంచుకుంది.ఈ సినిమా నుంచి కొల్లగొట్టినాదిరో అనే రెండో సింగిల్‌ను ఫిబ్రవరి 24న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా వాలంటైన్స్‌డేను పురస్కరించుకొని కొత్త పోస్టర్‌ను పంచుకుంది. జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# కంటి చూపుతూ చంపేస్తున్న బేబమ్మ..

ఈ ముద్దుగుమ్మ చేసిన సినిమాల్లో బంగార్రాజు, ఉప్పెన సినిమాలు బ్లాక్ బస్టర్‌గా నిలవగా మిగితా సినిమాలు మాత్రం అంత బజ్ క్రియేట్ చేయలేకపోయాయి. ముఖ్యంగా చెప్పాలంటే చేసిన ప్రతి సినిమా డిజాస్టర్‌గా మిగిలిపోయాయి.దీంతో ఈ అమ్మడుకు టాలీవుడ్‌లో ఆఫర్స్ రాకపోవడంతో తమిళ్, కన్నడ ఇండస్ట్రీస్ పై కన్నేసింది ఈ బ్యూటీ. ప్రస్తుతం అక్కడ వరస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది.అయితే ఓవైపు సినిమాలు చేస్తూనే, మరో వైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది కృతి. ఎప్పటికప్పుడు వరస ఫొటో షూట్స్ చేస్తూ.. తన అందంతో మతి పోగొడుతుంది.తాజాగా ఈ బ్యూటీ, కురులు విర బోసి చేతిలో ఫ్లవర్స్ పట్టుకొని, ఫొటోలకు ఫోజులిచ్చింది. వైట్ కలర్ గౌన్‌లో సింపుల్ లుక్‌లో ఎంతో ముద్దుగా ఉంది ఈ అమ్మడు .ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. కంటి చూపుతో చంపకు బేబీ అని కొందరు కామెంట్స్ చేస్తే, మరికొందరు మాత్రం, వైట్ డ్రెస్‌లో చాలా క్యూట్ గా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.




# తండ్రీకొడుకుల అనుబంధం.. 'రామం రాఘవం' ట్రైలర్ రిలీజ్

తమిళ దర్శకుడు, నటుడు సముద్రఖని , ధన్‌రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రామం రాఘవం' . ఈ సినిమాతో జబర్దస్త్ నటుడు ధనరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్ పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వీ పొలవరపు నిర్మిస్తున్నాడు. తండ్రీకొడుకుల సెంటిమెంట్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్‌ని విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఇదిలావుంటే ఈ సినిమాను ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ ట్రైలర్ ను హీరో నాని విడుదల చేశారు. అనంతరం చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. తన కొడుకు జీవితంలో గొప్పగా ఎదగాలని ఒక తండ్రి ఆశిస్తుండగా.. నాన్న తనను అసలే అర్థం చేసుకోవడం లేదని బాధపడుతున్న కొడుకు సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా రాబోతుంది.మోక్ష, హరీష్ ఉత్తమన్, సత్య పృధ్వి, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, రాకెట్ రాఘవ, రచ్చ రవి, ఇంటూరి వాసు, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి విమానం చిత్ర దర్శకుడు శివ ప్రసాద్ యానాల కథ ను సమకూర్చగా అరుణ్ చిలువేరు సంగీతం అందిస్తున్నాడు, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. దుర్గా ప్రసాద్ ఈ సినిమాకు కెమెరామెన్.

# దుల్కర్ సల్మాన్ 'కాంత'లో హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సే..

మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్, దగ్గుబాటి రానా మల్టీస్టారర్‌గా వస్తున్న చిత్రం 'కాంత'. ఈ సినిమాకు తమిళ దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ పతాకాలపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 1950 మద్రాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం మానవ బంధాలు, సామాజిక మార్పులతో గొప్ప అనుభూతిని పంచేలా ఉంటుందని దర్శకుడు ఇప్పటికే ప్రకటించాడు.ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇప్పటికే దుల్కర్ ఫస్ట్‌లుక్‌ని పంచుకోగా.. దుల్కర్ రెట్రో స్టైల్‌లో అలరిస్తున్నాడు. అయితే వాలంటైన్స్ కానుకగా తాజాగా భాగ్యశ్రీ బోర్సే ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు, మలయాళం, తమిళం, కన్నడ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**